

వ్యావహారిక భాషోద్యమానికి మూలపురుషుడు

- గిడుగు వెంకట రామమూర్తి

# జనస్వరం

అక్షరమే ఆయుధం

www.janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900



సంపుటి : 1 | సంచిక : 53 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (1-8-2021) | పేజీలు : 6

/ janaswaramNEWS / 9642067900


## గెస్ట్ లెక్చరర్లకు జీతాలు ఇవ్వకపోవడం అన్యాయం

### నాదెండ్ల మనోహర్



**మంగళగిరి, (జనస్వరం) :** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో గెస్ట్ లెక్చరర్లుగా పని చేస్తున్నవారికి సేవలను క్రమబద్ధీకరిస్తామని పాదయాత్రలో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి ఇప్పుడు జీతాల విషయాన్ని కూడా పట్టించుకోకపోవడం అన్యాయమని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. నాలుగేళ్లుగా గెస్ట్ లెక్చరర్లకు జీతాలు చెల్లించకుండా పని చేయించుకోవడం అన్యాయమని చెప్పారు. 1100 మంది ఈ తరహాలో విధులు నిర్వర్తిస్తుంటే పాతాలు చెప్పిన గంటల లెక్కన రూ.10 వేల లోపు జీతాలు చెల్లించాల్సి ఉన్నా ఆ విషయాన్ని రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ విస్మరించడం వల్ల గెస్ట్ లెక్చరర్ల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్న విషయం మా జనసేన పార్టీ దృష్టికి వచ్చిందని తెలిపారు. శనివారం జనసేన పార్టీ కార్యాలయంలో నాదెండ్ల మనోహర్‌ని ఏపీ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ ప్రతినిధులు కలిసి తమ సమస్యలను వివరించారు.

మిగతా 2లో...

## మీరాబాయి చాను విజయం

# దేశానికి గర్వకారణం



### జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్

**మంగళగిరి, (జనస్వరం) :** టోక్యో ఒలింపిక్స్‌లో మన దేశానికి తొలి పతకం అందించిన వెయిట్ లిఫ్టర్ మీరాబాయి చానుకి పవన్ కళ్యాణ్ తరఫున, జనసేన పక్షాన హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. ఒలింపిక్స్‌లో 20ఏళ్ల తరవాత వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో కరణం మల్లీశ్వరి తరవాత మీరాబాయి చాను పతకం సాధించి, దేశవ్యాప్తంగా ఉన్న క్రీడాభిమానులందరికీ సంతోషాన్ని కలిగించారు. మణిపూర్ రాష్ట్రానికి చెందిన మీరా బాయి చాను అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన విధం, ఆమెలోని పోరాటపటిమ యువతకు స్ఫూర్తినిస్తా యన్నారు. టోక్యో ఒలింపిక్స్‌లో ఆమె సాధించిన రజత పతకం కచ్చితంగా మిగిలిన విభాగాల్లోని మన క్రీడాకారుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది. మీరాబాయి చాను లాంటి క్రీడాకారిణులు దేశానికి గర్వకారణంగా నిలుస్తారన్నారు.




కిమ్మి - ఋషింగి వంతెన నిర్మాణం పనులపై జాప్యం ఎందుకు..? 2లో

నష్టపోయిన రైతులను అదుకోండి 3లో

లింగాల మున్నేటి వంతెనను ఎత్తులో నిర్మించాలి 4లో

పన్నుల భారం మోపే కౌన్సిల్ తీర్మానాన్ని వ్యతిరేకిస్తూన్నాం 5లో


## జీఓ నెం 198ని ఆమోదించడం చారిత్రాత్మక తప్పిదం

### జనసేన పార్టీ నగర అధ్యక్షుడు పోతిన మహేష్



**విజయవాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ నగర కమిటీలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పించి 69 శాతానికిపైగా పదవులు కల్పించటంపై జనసేన పార్టీ నగర అధ్యక్షులు పోతిన వెంకటమహేష్ హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌కి సహకరించిన పీఏసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్‌కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసారు. జనసేన పశ్చిమ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర కమిటీలో అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పించామని, రాబోయే రోజుల్లో నగర సమస్యలపై ప్రజల

మిగతా 2లో...

## మీరు అధికారులా..? అధికార పార్టీ నాయకులకు తొత్తులా..?

### కార్వేటి నగరం జనసేన నాయకులు



**కార్వేటి నగరం, (జనస్వరం) :** కార్వేటినగరం మండల కేంద్రంలో జనసేన పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల అధికార ప్రతినిధి పొన్న శోభన్ బాబు మాట్లాడుతూ సామాన్య ప్రజలకి కరోనా వస్తే ఆ ఇంటి చూట్టూ రెడ్ రిబ్బన్లు కట్టి, బ్లీచింగ్ చల్లి, దండోరా వేయించి వారిని భయభ్రాంతులకు గురిచేసి, చావాలా? బ్రతకాలా అనే సంశయంలోకి అధికారులు నెట్టేస్తున్నారు. స్థానిక అధికారులు మరి విడ్డూరంగా వ్యవహరిస్తు వుంటారు.

మిగతా 2లో...

## ఏపీ జీఎస్టీతో జెఎస్టీ కూడా..

### చెత్త పన్నుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** జనసేన పార్టీ నెల్లూరు సిటీ కార్యాలయంలో నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి చెత్త పన్నుల అంశంపై ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేతం రెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎక్కడా లేని విధంగా ఇంటిలో నుండి చెత్తను తీసుకుని వెళ్లేందుకు పన్నులు వేసిన ఘనత ఈ ప్రభుత్వానికి, సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు.

మిగతా 2లో...

(మొదటి పేజీ తరువాయి)

## గెస్ట్ లెక్చరర్లకు జీతాలు ఇవ్వకపోవడం అన్యాయం

ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "ఉన్నత చదువులు అభ్యసించిన గెస్ట్ లెకరర్లను ప్రభుత్వం జీతాలు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం బాధాకరం. గత ప్రభుత్వ హయం నుంచి జీతాల బకాయిలు ఉండిపోయాయి. అప్పటి ప్రభుత్వం చేసిన తప్పిదాన్నే ఈ ప్రభుత్వమూ కొనసాగిస్తోంది. వైసీపీ ప్రభుత్వం తక్షణమే వీరికి బకాయిపడ్డ జీతాలు ఇవ్వాలి. లేని పక్షంలో జనసేన పార్టీ కచ్చితంగా వీరికి అండగా ఉంటుంది" అన్నారు. అసోసియేషన్ ప్రతినిధులు కె.మల్లికార్జున, వై.చిన్నబాబు, ఆర్.రామకృష్ణ తమ సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రధానకార్యదర్శి పి.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జీఓ నెం 198ని ఆమోదించడం చారిత్రాత్మక తప్పిదం

తరపున జనసేన పార్టీ బలమైన గొంతుక వినిపిస్తుందని, అతి తొందర్లోనే తేదీ ఖరారు చేసి నగర కమిటీతో పాటు నగర అధ్య క్షుడిగా ప్రమాణస్వీకారం చేస్తామని మహేష్ తెలియజేశారు. విజయ వాడ కౌన్సిల్‌లో జీవో నెంబర్ 198 ఆమోదించడం అంటే విజయ వాడ నగరానికి చీకటి రోజని, ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు బహుమానంగా రిటర్న్ గిఫ్ట్‌గా వైఎస్ఆర్‌సిపి కార్పొరేటర్లు, మేయర్, మంత్రి, ఎమ్మెల్యే తదితరులు ప్రజలకు పన్నుతో వెన్నుపోటు పొడిచారన్నారు. ఒక్కరంటే ఒక్క వైసీపి కార్పొరేటర్ కూడా పన్నుల పెంపును వ్యతిరేకించకపోవడం దుర్మార్గమని, మేయర్ పన్నులపెంపు 15శాతం వరకు అవకాశం ఉన్నప్పటికీ తాము కేవలం 18 శాతం మాత్రమే పెంచుతున్నామని మాట్లాడం ప్రజలను వంచించడమేనన్నారు. చెత్త పన్నులు నెలకు150 రూపాయలు, నీటిపన్ను నెలకు 180 రూపాయలు సాధారణ ప్రజల దగ్గర వసూలు చేస్తున్న దుర్మార్గ ప్రభుత్వం 50 రూపాయల పన్నువిధిస్తుందంటే ఎవరైనా నమ్ముతారా అని ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో పన్నులు 10 రెట్లు పెరగడం ఖాయమని, ఇప్పటికైనా వైసీపి కార్పొరేటర్లు చేస్తున్న మోసాన్ని నగర ప్రజలు గ్రహించి రాబోయే రోజుల్లోఈ పార్టీకి బుద్ధి చెప్పాలని కోరారు. దమ్ముంటే వైఎస్ ఆర్సిపి కార్పొరేటర్లు, మేయర్, మంత్రి ఇలా ఎవరైనా సరే జీవో నెంబర్ 198ను 80 నిమిషాల్లో చదివి అందరికీ అర్ధమయ్యే రీతిలో వినిపించాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి వంశీకృష్ణ, నగర ఉపాధ్యక్షులు వెన్న శివశంకర్, కామల సోమనాథం, ప్రధాన కార్యదర్శి జి నాగేష్, కార్యదర్శులు పాలరజిని, ఆలియా బేగం, సంయుక్త కార్యదర్శులు సాబింకర్ నరేష్, ఉప్పల పాటి చాణిక్య, సాయి కిరణ్ నాయక్, రాకేష్ గౌడ్ తదితురులు పాల్గొన్నారు.

## మీరు అధికారులా..? అధికార పార్టీ నాయకులకు తొత్తులా..?

అదే అధికార పార్టీ నాయకులకి కరోనా వస్తే సలాం కొట్టి సంచారం చేయమంటారు. విచ్చల విడిగా తిరుగుతారు. కరోనా కి కారకులౌతారు. ఇదేనా సమన్యాయ పాలన అంటే ? సామాన్య ప్రజలకు ఒక న్యాయం, అధికార పార్టీ నాయకులకి మరొక న్యాయం అని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇప్పటికైనా మీ అధికారాలను గుర్తించి ప్రజలకి ఉపయోగపడే విధంగా పరిపాలన చేయాలని హితవు పలికారు. ఎవరికి కరోనా వచ్చినా రాజకీయాలను పక్కనపెట్టి పని చేయాలని ఎద్దేవా చేసారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త భానుచంద్ర రెడ్డి మాట్లాడుతూ ఇన్ ఫ్రెంట్ ఆప్ క్రోకోడైల్ పెస్టివల్ అతి త్వరలోనే ఉందని జనసేన పార్టీ తన, మన భేదాభిప్రాయలు చూడద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త రాఘవ మాట్లాడుతూ అందరు సమానులే అనే భావన ప్రజలలో కలిగేటట్లు, అధికారుల తీరు ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మహేష్, సోమ్ శేఖర్ తదితురులు పాల్గొన్నారు.

# ఏపీలో జీఎస్టీతో పాటు జెఎస్టీ కూడా..

(మొదటి పేజీ తరువాయి)

దేశంలో జీఎస్టీ అమలవుతుంటే రాష్ట్రంలో జీఎస్టీతోడు జెఎస్టీ అమలవుతుందన్నారు. జెఎస్టీ అంటే జగన్ శానిటరీ ట్యాక్స్‌గా అభివర్ణించారు. ప్రపంచ వ్యాప్తంగా చెత్త కుండీలకు బులుగు రంగు, పచ్చ రంగు ఎందుకుంటుందో తమకు ఇప్పటివరకు తెలియదని కానీ ఇప్పుడు బులుగు రంగు, పచ్చ రంగులతో రాష్ట్రంలో రాజకీయం చేసే వైసీపీ ప్రభుత్వానికి ఆ రంగుల్లో ఉండే చెత్త కుండీలే ప్రధాన ఆదాయ వనరుగా మారాయని ఎద్దేవా చేసారు. వాలంటీర్లకు ఇచ్చే 5వేల రూపాయల జీతభత్యం కంటే ఆ 50 ఇళ్ళకు చెత్త నుండి వచ్చే ఆదాయమే ఎక్కువగా ఉందని, దీన్ని బట్టే ప్రభుత్వం నిధుల సమీకరణకు ఎలాంటి పద్ధతులు అవలంభిస్తుందో స్పష్టంగా తెలుస్తుందన్నారు. ప్రజా జీవనాన్ని ఏమాత్రం మెరుగుపర్చలేని పథకాలకు డబ్బులు సమకూర్చడం కోసం రాష్ట్రాన్ని కేంద్రం దగ్గర, బ్యాంకుల దగ్గర తాకట్టు పెట్టేసి ఉన్నారని, ఇప్పుడు ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఇలాంటి చెత్త పన్ను మార్గాలను సృష్టించిందని దుయ్యబట్టారు. ప్రజల నుండి ఏటా వసూలు చేసే ఇంటి పన్ను, కుళాయి పన్ను లోనే ఆ ఇంటికి ప్రభుత్వం అందించే చెత్త, డ్రైనేజి, వీధి లైట్లు, రోడ్లు, కాలువలు, కుళాయిలకు సంబంధించిన మెయింటనెన్స్ ఉంటుందని మరప్పుడు చెత్త పన్ను ఏమిటని ప్రశ్నించారు. అంటే ఏటా ఇంటి పన్నులు కట్టేది ఎవరి ఇంట్లో వారు జీవించడానికా అని ప్రశ్నించారు. ఇప్పుడు నెలనెలా కరెంట్ బిల్లుల మాదిరి చెత్త బిల్లులు తయారయ్యాయని, ప్రజలు ఇప్పటికి కూడా మేల్కొని తిరగబడకపోతే త్వరలో డ్రైనేజి పన్ను, నీటి పన్ను, వీధి లైట్ పన్ను, రోడ్డు పన్ను, కాలువ పన్ను, ఆఖరికి పీల్చే గాలి పన్ను, సూర్యుడు నుండి వచ్చే వెలుగుకు కూడా పన్ను వసూలు చేస్తారని ఎద్దేవా చేసారు. నెల్లూరు నగరంలో సరైన చెత్త కుండీలు లేక పారిశుధ్యం అస్తవ్యస్తం అయిన విధానం గురించి కొత్త చెత్త కుండీలు, చెత్త వాహనాలు సమకూర్చాలని ఇప్పటికే జనసేన పార్టీ తరఫున వివిధ దశల్లో పోరాటం చేశామని కానీ ప్రభుత్వంలో ఆ దిశగా చర్యలు లేవని దుయ్యబట్టారు. నగరంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందని అదే సమయంలో ఇప్పుడు చెత్త పన్నులు వేస్తున్నారని, ప్రజలెవరూ చెత్త పన్ను కట్టకండని, ఈ పన్నులు రద్దయ్యే వరకు జనసేన పార్టీ పోరాడుతుందని తెలిపారు. ఒకవేళ ఈ ప్రభుత్వం ఈ అడ్డగోలు పన్నులను రద్దు చేయకుంటే త్వరలో ఏర్పడబోయే జనసేన పార్టీ ప్రభుత్వంలో కాబోయే ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ పన్నులను రద్దు చేస్తారని కేతంరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పావుజెన్నీ చంద్ర శేఖర్ రెడ్డి, కుక్క ప్రభాకర్, శ్రీకాంత్ యాదవ్, శ్రీను ముదిరాజ్, జీవన్, ఈశ్వర్, హేమంత్ రాయల్ రాజా జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# కిమ్మి - బుషింగి వంతెన నిర్మాణం పనులపై జాప్యం ఎందుకు..?



జనసేన నాయకులు

**వీరఘట్టం, (జనస్వరం) :** వీరఘట్టం మండలం కిమ్మి గ్రామం నాగావళి నదిపై నిర్మించిన కిమ్మి – బుషింగి వంతెనను పాలకొండ నియోకవర్గ జనసేన నాయకులు గర్భాన సత్తిబాబు అధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొంగా దొంగా ఊర్లు పంచుకునే విధంగా ఈ ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ఇప్పటి అధికార పార్టీ ప్రతిపక్షంగా ఉన్నప్పుడు ఇదే బ్రిడ్జి పనులు చేయాలని ధర్నా చేశారు. కానీ ప్రభుత్వం వచ్చి రెండు ఏళ్ళు గడుస్తున్నా, ఈ వారధి పనులు పూర్తి కాకపోవడానికి కారణాలు ఏంటో తెలియడం లేదన్నారు. రెండు మండలాల్లో ఉన్న ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బంది అధికార పార్టీ వాళ్ళు కి కనిపించడం లేదా ? ఈ వారధి పూర్తి ఐతే ప్రజలకు వ్యాపార రవాణాకు చాలా ఉపయోగ కరంగా ఉంటాదని ఇంతవరకు ఈ బ్రిడ్జి పనులు చేయకపోవడం చాలా బాధాకరమన్నారు. అలాగే దీనిపై కలెక్టర్ గారికి వినతపత్రం ఇస్తామని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని జనసైనికులు రౌతు గోవిందు, సత్యనారాయణ, రవి, పుందరికం,రవికుమార్, మన్మధ, శివ, నరేంద్ర,ప్రసాద్, వెంకటరమణ, కిరణ్, ఉమా, భాను ప్రసాద్ యేసు మోహన్ బీజేపీ నేతలు టంకల దుర్గారావు నారాయణరావు రమేష్ తదితురులు పాల్గొన్నారు.

# జనసేన ఆధ్వర్యంలో ఆనందయ్య మందు పంపిణీ

**నెల్లూరు (జనస్వరం) :** నెల్లూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు మను క్రాంత్ నాయకత్వం బలపరుస్తూ 37వ డివిజన్ జిల్లా నాయకులు షాన్వాజ్ కరోనా తీవ్రత 3 దశ విజృంభిస్తున్న నేపథ్యంలో వార్డులో ఉన్న ప్రజలకు ఆనందయ్య కరోనా మందు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా యువజన విభాగ అధ్య క్షులు కిషోర్ గునుకుల మాట్లాడుతూ కరోనా నివారణకు ప్రజలకు ఉచి తంగా ముందు అందిస్తున్న ఆనందయ్యకి ప్రభుత్వం తరపున సహకారం అందకపోగా అధికార పార్టీ ప్రతినిధులు దాని గురించి పట్టించుకోని తరుణంలో తన వార్డు ప్రజలు కరోనా వ్యాధి నుండి కాపాడుకోవాలని షాన్వాజ్ తన డివిజన్‌లో ఉన్న వాళ్లందరికీ ఆనందయ్య మందును పంచి పెట్టారు.



మొదటి నుండి పార్టీ కోసం నిరం తరం ప్రజా సమస్యలపై పోరాడుతూ కష్టపడు తున్న షాన్వాజ్‌ని తమ డివిజన్లో ప్రజలందరూ ఆదరించి రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి సమస్యలను పరిష్కరించే విధంగా ఉధ్యమించాలని తెలియజేశారు. ఇప్పటి నుంచే కరపత్రాలపై గాజు గ్లాస్ ముద్రవేసి ప్రజల్లోకి తీసుకెళ్తున్న షాన్వాజ్ పార్టీలో ఒక మంచి స్థాయికి రావాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పూసల మల్లేశ్వరరావు, కిషోర్ గునుకుల, షాన్వాజ్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో జనసేనలోకి చేరికలు

**విశాఖ (జనస్వరం) :** విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం 89వ వార్డ్ చంద్ర నగర్ రామాలయం దగ్గర జనసేన పార్టీ జెండాను నాయకులు పేతకం శెట్టి శ్యామ్ సుధాకర్ ఎగురవేసి పార్టీ బలోపేతం చేసే దిశగా ముందు అడుగు వేశారు. వార్డ్ లో ఉన్న పలువురు అభిమానులు కండువా వేసుకుని పార్టీలో చేరడం జరిగింది. జనసేన నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారాయి, అధికారాలు మారారు.. ఎమ్మెల్యేలు మారారు టిడిపి ప్రభుత్వం గానీ వైఎస్ ఆర్సిపి ప్రభుత్వం గానీ మన వార్డు అభివృద్ధికి



ఎటువంటి మౌలిక సదుపాయాలు కల్పించలేదన్నారు. ప్రజల వద్దకు ఈ సమస్యలను ఈ ప్రభుత్వ వైఫల్యాలను తీసుకుని వెళ్లి జనసేన పార్టీని పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని ప్రజల్లో బలపరిచే విధంగా ప్రయత్నం చేయాలని సైనికులను కోరారు. అనంతరం పార్టీ ముఖ్య నేతలు సమావేశంలో వార్డులో గల సమస్యలు తెలుసుకొని సమస్యల పరిష్కారానికై పార్టీ తరుపున కమిటీ ఏర్పాటు చేశారు.

# నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## పెదన నియోజకవర్గ జనసేన నాయకుడు సమ్మెట బాబు డిమాండ్



**పెదన (జనస్వరం) :** పెదన నియోజకవర్గ పరిధిలో నాలుగు మండలాల్లో ఖరీఫ్ వ్యవసాయ పనులు ప్రారంభమయ్యాయి. నియోజకవర్గంలో చాలా మంది రైతులు విత్తనాలు వెదజల్లారు. కొందరు రైతులు వరి ఆకు మడులు వేశారు. ఈనెల 14వ తేదీన కురిసిన భారీ వర్షాల వల్ల తర్వాత కురిసిన వర్షాల వల్ల వెదురు చల్లిన చేలు చెరువులుగా మారిపోయాయి. ఇప్పుడే మొలకలు వస్తున్న వరి విత్తనాలు కుళ్ళిపోతున్నాయి. వరి నారు పూర్తిగా దెబ్బతింది. అన్ని రకాలుగా నష్టపోయి రైతు కన్నీళ్లు పెడుతుంటే పెదన ఎమ్మెల్యే తమ అధినాయకుడు చిత్రపటానికి పాలాభిషేకాలు చేయించే పనిలో బిజీగా ఉన్నారు. వర్షం ఆగి నాలుగు రోజులు అవుతుంది. ఇప్పటికీ చేలలో నీళ్లు పోలేదు. దీనికి ప్రధానకారణం డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటం. నియోజకవర్గంలోని ప్రధాన మురుగు కాలువలో ఏ ఒక్క కాలువలో కూడా గుప్పెడు మట్టి తీసిన పాపాన పోలేదు. దొంగలు పడి ఇల్లంతా దోచుకుపోయిన తర్వాత ఇంటికి తాళం వేస్తున్నట్టు ఉంది వైసిపి ప్రభుత్వం పనితీరు. జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఇప్పుడు తూతూ మంత్రంగా డ్రైనేజీ పనులు ప్రారంభిస్తున్నట్టు ఫోటోలకు ఫోజులు ఇస్తున్నారు. పెదన నియోజకవర్గంలో ఇరిగేషన్ అధికారులు, వ్యవసాయ అధికారులు నిద్రపోతున్నారా అని జనసేన పార్టీ ప్రశ్నిస్తోంది. వ్యవసాయ అధి కారులు ప్రాథమిక అంచనా ప్రకారం ఎక్కువగా నష్టపోయింది బంటుమిల్లి మండలం నియోజకవర్గంలో 6078 ఎకరాలు పొలాల్లో పూర్తిగా నష్టం జరిగింది. ఇదే పరిస్థితి కొనసాగితే నష్టం భారీగా పెరిగే ప్రమాదం ఉంది. ధాన్యం డబ్బులు రాక ఇబ్బంది పడుతున్న రైతుకి ఈ వర్షాలు మరిన్ని కష్టాలు తెచ్చాయి. మూలిగే నక్కమీద తాటిపండు పడ్డట్టయింది. పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలతో వ్యవసాయ ఖర్చులు భారీగా పెరిగాయి. వైసిపి ప్రభుత్వం, సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి. విత్తనాలు, ఎరువులు ఉచితంగా అందించాలి. ఎకరానికి రూ.5000 నష్టపరిహారం అందించాలని జనసేన పార్టీ పెదన నియోజకవర్గం ఇంఛార్జ్ యస్.వి.బాబు సమ్మెట డిమాండ్ చేశారు.

### సొంత డబ్బులతో

# గోతులు పూడ్చిన జనసైనికులు



**తాడేపల్లి గూడెం, (జనస్వరం) :** పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లి గూడెం నియోజకవర్గం పడమరవిప్పర్రు గ్రామంలో గ్రామ ప్రధాన రహదారి పూర్తిగా గోతులు పడ్డాయి. గోతులలో పడి అనేకమంది గ్రామస్తులు గాయపడుతున్నారు. పడమరవిప్పర్రు గ్రామం సాక్ష్యాత్తు వైసీపి ఎమ్మెల్యే దత్తత గ్రామం కావడం గమనార్హం. ప్రభుత్వ అధికారులకి, స్థానిక వైసీపి ఎమ్మెల్యేకి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకపోవడంతో, పడమరవిప్పర్రు గ్రామ జనసైనికులు సుమారు రూ. 2,50,000 సొంత ఖర్చుతో రోడ్డు మరమత్తులు చేయించారు. ఈ కార్యక్రమంలో పెంటపాడు మండల జనసేన అధ్యక్షులు పుల్లా బాబి, మండల కార్యదర్శి చెన్న రాంబాబు, అధికార ప్రతినిధి సజ్జా సుబ్బు, జనసైనికులు పసల మహేష్, నాగేశ్వరరావు, హరి, బాబి, చిన్న, మానికిరెడ్డి లక్ష్మణరావు, మద్దనల సత్యం, ఉరింకల రమేష్, జనసైనికులు తదితురులు పాల్గొన్నారు.

# రైతులకు బకాయిలు చెల్లించాలి

## జనసేన నాయకులు ఆదాడ మోహనరావు



**విజయనగరం, (జనస్వరం) :** విజయనగరం, రైతులకు ధాన్యం, జీడీ, చెరుకు మొదలగు బకాయిలు చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందని జనసేన పార్టీ నాయకులుశ్రీ ఆదాడ మోహనరావు గారు దుయ్యబట్టారు. రైతులకు మద్దతుగా రైతులకు తక్షణమే బకాయిలు చెల్లించాలని సోమవారం ఉదయం కలెక్టరేట్ ముందు జనసేనపార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు దంతులూరి రామచంద్రరాజు, త్యాడ రామకృష్ణారావు(బాలు), వంక నరసింగరావు, రవిరాజ్ చౌదరి, భాస్కరరావు, జొయ్, డోల రాజేంద్రప్రసాద్, బూర్లి వాసు, లోపింటి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

### జనసేన సహకారంతో

# గ్రామ భూకబ్జా సమస్య పరిష్కారం



**ఆమదాలవలస, (జనస్వరం) :** స్థానిక నియోజకవర్గం, సుంకరి పేట గ్రామంలో కొందరు వైసిపి కార్యకర్తలు గ్రామ కంఠంలో ఉన్న సుమారు నలభై సెంట్ల భూమిని కబ్జా చేసి, పోలుల్, కంచె వేసి, అంగనవాడి భవనం కట్టవలసిన స్థలాన్ని మరియు చుట్టూ ఉండే గ్రామకంఠం మొత్తాన్ని కబ్జా చేయడం జరిగింది. జనసేన పార్టీ నాయకులు కోరుకొండ మల్లేశ్వరరావు ఆధ్వరంలో ఊరి ప్రజలందరూ కలిసి భూ కబ్జా జరిగిన ప్రదేశంలో మీడియా సమక్షంలో పోరాటం చేయడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న నాయకులు, అధికారులు వచ్చి మీడియా సమక్షంలో కబ్జా చేసిన భూమిలో అంగన్వాడి భవనం కడతామని, ఇల్లు లేనటువంటి పేదవారికి ఇల్లు పట్టాలు ఆ ప్రదేశంలో ఇస్తామని ప్రెసిడెంట్, అధికారులు మాట ఇవ్వడం జరిగింది. సమస్య పరిష్కారం కావడం వల్ల ఆందోళన విరమించడం జరిగింది. గ్రామ సమస్య పరిష్కారం కావడానికి అన్ని విధాలుగా ప్రయత్నం చేసినటువంటి జనసేన పార్టీ నాయకులుకి గ్రామ ప్రజలు అందరి తరపున హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

### జగన్‌కు ఓటువేస్తే..

# రోడ్డు మరమ్మతులు మేము చేస్తున్నాం..



**వీరవాసరం, (జనస్వరం) :** వీరవాసరం మండలం వీరవాసరం గ్రామంలోని మెయిన్ రోడ్డులో పెద్ద పెద్ద గుంతలు ఉండటం వల్ల వాహనదారులకు ప్రమాదాలు జరిగే అవకాశం చాలాఎక్కువగా ఉంది. వివరాల్లోకి వెళితే వీరవాసరం మండలం జనసేన నాయకులు అంతా కలిసి ఆ గుంతలను కాంక్రీటుతో మరమ్మతులు చేశారు. మండల జనసేన ప్రెసిడెంట్ గుండా రామకృష్ణ మాట్లాడుతూ జగన్ మత్తులో పడి జనం ఓట్లేసి గెలిపిస్తే రోడ్లు వేసే పరిస్థితి అటుంచి, రోడ్లకు గుంతలు పడితే వాటిని మరమ్మతులు చేసే పని చేయకపోవడం చాలా విచారకరమని వాపోయారు. సంక్షేమం పేరుతో వైఎస్సార్ ప్రభుత్వం ఫోజులు కొడుతుంటే, క్షేమం లేని ప్రయాణాలు వాహనదారులు చేస్తున్నారని, ఈ గుంతల వల్ల ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోతే జగనన్న భీమా ఇచ్చి ఇదే సంక్షేమం అనేలా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, బొక్కశ్రీను, బండి శ్రీను, కార్యకర్తలు తదితురులు పాల్గొన్నారు.

### జనసేన నాయకుడి

# భూమిని ఆక్రమించుకున్న వైసీపీ నాయకులు



**రాజంపేట, (జనస్వరం) :** రాజంపేట నియో జకవర్గ పరిధిలోని ముదుంపాడు పంచాయతీ జనసేన సర్పంచ్ అభ్యర్థి సంజీవ్ కుమార్ భూమిని వైసీపీ నాయకులు అక్రమించుకున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న స్థానిక జనసేన నాయకులు ఘటనాస్థలానికి వెళ్లి సమస్య గురించి తెలుసుకున్నారు. రామ శ్రీనివాసులు అక్కడి వైసీపీ నాయకులతో మాట్లాడి సమస్యను సామరస్యంగా పరిష్కరించారు. ఎవరికి ఏం కష్టం వచ్చినా జనసేన పార్టీ అండగా ఉంటుందని, జనసేన నాయకులు అండగా ఉంటారన్నారు.

# జనసేనలోకి చేరికలు



**గోరంట్ల, (జనస్వరం) :** గోరంట్ల మండలం నార్సింపల్లి గ్రామ పంచాయతీ ఎర్రబల్లి గ్రామం నుంచి ఇతర పార్టీల నుండి 20 కుటుంబాలు జనసేనలోకి చేరడం జరిగింది. గోరంట్ల మండల నాయకులు సురేష్ సంతోష్ వెంకటేశ్ ఆధ్వర్యంలో ఎర్రబల్లికి చెందిన నారాయణ, గంగాద్రి, గిరి, అంజి, రాజు, నవీన్, గణేష్, వెంకటేష్, అశోక్ తదితరులు జనసేన పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన అధి నేత పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి, ప్రజలకోసం నిరంతరం ఎక్కడ సమస్య జరిగిన వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. రానున్న 2024లో జనసేన తప్పకుండా అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# జనసేన పార్టీ అండగా ఉంటుంది

## జనసేన నాయకులు పెతకంశెట్టి శ్యామ్



**విశాఖ (జనస్వరం) :** ఎల్.జి. పాలిమర్స్ స్టైరిన్ గ్యాస్ లీక్ అయిన దుర్ఘటనలో చాలామంది ఆరోగ్య పరమైన ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని మన జనసేన పార్టీ వెస్ట్ నియోజకవర్గం నాయకులు పెతకంశెట్టి శ్యామ్ వెంకటాపురం గ్రామస్తులు అయిన బి.వి. కమలాకరకు తమ వంతు సాయంగా ఇరవై వేల రూపాయలు రూ. 20,000 సాయం చేశారు. వారికి ఎల్.జి. Polymers Gas Victims Welfare Association ద్వారా ధన్యవాదములు తెలిపారు. జనసేన నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎవరికి ఏం కష్టం వచ్చినా జనసేన పార్టీ అండగా ఉంటుందని, జనసేన నాయకులు అండగా ఉంటారన్నారు.

# లింగాల మున్నేటి వంతెనను ఎత్తులో నిర్మించాలి

### జనసేన నాయకులు బాడీశ మురళీకృష్ణ

**జగ్గయ్యపేట, (జనస్వరం) :** కృష్ణా జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గం వత్సవాయి మండలం లింగాల మున్నేరు వంతెనను ఎత్తులో నిర్మాణం చేపట్టాలని జనసేన పార్టీ నియోజకవర్గ నేత బాడీశ మురళీకృష్ణ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ మాట్లాడుతూ ఎగువన కురుస్తున్న తేలికపాటి వర్షాలకు కూడా వంతెన దిగువగా ఉండటం వలన వరదనీరు వంతెన మీద నుంచి ప్రవహించడంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని, అదే విధంగా తెలంగాణ నుండి ఆంధ్రకు ముఖద్వారంగా ఉన్నటువంటి ఈ వంతెనను త్వరితగతిన నిర్మాణం చేపట్టాలని అదే విధంగా ఇంతకు ముందు వచ్చిన వరదలకు వంతెన రహదారి పూర్తిగా కొట్టుకొని పోయి గుంతలు ఏర్పడటంతో రాత్రి వేళలో ప్రయాణం చేసే వాహనదారులు చాలా ఇబ్బందులు గురవుతున్నారని, తక్షణమే ప్రభుత్వం చొరవ తీసుకొని మునేటి వంతెన నిర్మాణాన్ని ఎత్తులో నిర్మించాలని



జనసేన పార్టీ నియోజకవర్గ నేత బాడీశ మురళీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రెగండ్ల వెంకట రామయ్య, తునికిపాటి శివ, తులసి బ్రహ్మమ్, మాధవరావు, గోపిచారి, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలులో "జనంలోకి జనసేన"



**ప్రకాశం (జనస్వరం) :** ఒంగోలులోని 15వ డివిజన్ లో జనంలోకి జనసేన అనే కార్యక్రమంతో ప్రజా సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ముఖ్యంగా ఈ డివిజన్‌లో ప్రజల నుంచి తెలుసుకున్న సమస్యలు ఏమిటంటే ధరల పెరుగుదల, ఆస్తి పన్ను, చెత్త పన్ను పెంపు, డ్రైనేజీ సమస్య, వాటర్ సమస్యల మీద ముఖ్యంగా మహిళలు తమ అభిప్రాయలు తెలియజేసారు. ఈ సమస్యల మీద రానున్న రోజుల్లో ఒంగోలు నియోజకవర్గంలో జనసేన ఆధ్వర్యంలో పోరాటం చేస్తాము సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చిట్టెం ప్రసాద్, కళ్యాణ్ ముత్యాల, రాయని రమేష్, బండారు సురేష్, మేడిశెట్టి సుబ్బారావు, చంగళశెట్టి సుధాకర్, ఈదుపల్లి మని, భూపతి రమేష్, బొందిల మధు, తిరుమలశెట్టి నాని, గిరి ఈదుపల్లి, శంకర్, అవినాష్, శ్రీను, ప్రేమ్ సాయి, దీపు, జనసేన వీర మహిళలు శ్రీదేవి బొందిల, ప్రమీల, కోమలి, అరుణ రాయపాటి, వాసుకి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికుడికి ఆర్ధిక సాయం



**ఆత్మకూరు, (జనస్వరం) :** రోడ్డు ప్రమాదంలో జనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్త కానగుల శ్రీనివాసులు తీవ్రంగా గాయపడ్డారు. ఆత్మకూరు నియోజకవర్గ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ జనసైనికులతో కలిసి అనంతసాగరం మండలం మంగుపల్లి గ్రామంలోని శ్రీనివాసులు స్వగృహములో కలసి పరామర్శించారు. అనంతరం ఆత్మకూరు జనసేన తరపున అతనికి ఆర్థిక సాయం చేయడమే కాకుండా, జనసేన పార్టీ రాష్ట్ర నాయకత్వం తరపున రూ.50 వేల వరకు ఇన్సూరెన్స్ కు సంబంధించిన పత్రములు అందజేసి వీలైనంత త్వరగా ఇన్సూరెన్స్ వచ్చేటట్టు చూస్తామని భరోసా ఇచ్చారు.

### జనసేనలోకి ఇచ్ఛాపురం

## మత్స్యకార యువకులు చేరిక



**ఇచ్ఛాపురం, (జనస్వరం) :** ఇచ్ఛాపురం మండలం డొంకూరు గ్రామానికి చెందిన మత్స్యకార యువకులు పెద్దఎత్తున జనసేన పార్టీలో చేరారు. జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తిప్పన దుర్యోధన రెడ్డి పిలుపు మేరకు నియోజకవర్గ నాయకులు దాసరి రాజు ఆధ్వర్యంలో సుమారు 30 మంది పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలతో మత్స్యకారులపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుండటంతో జనసేన పార్టీలో చేరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బైపల్లి ఈశ్వరరావు, వల్లభ జానిమోహన్, బాలరాజురెడ్డి, భాస్కర్‌రెడ్డి, సంతోష్ మహర్ద, దాసరి సాయి, కృష్ణ, జనసైనికులు తదితురులు పాల్గొన్నారు.

## పెండింగ్ రోడ్డు పనులు పూర్తి చేయాలి

### ఎమ్మిగనూరు జనసేన నాయకులు రాహుల్ సాగర్



**ఎమ్మిగనూరు, (జనస్వరం) :** ఎమ్మిగనూరు పట్టణంలో అసంపూర్తిగా ఉన్న రోడ్లను పూర్తి చేయాలని ఎమ్మిగనూరు జనసేన పార్టీ మండల అధికార ప్రతినిధి రాహుల్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో రాహుల్ సాగర్ మీడియాతో మాట్లాడారు. ఎమ్మిగనూరు పట్టణంలో పెండింగ్ రహదారి పనులను పూర్తి చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. పట్టణంలో అనేక వార్డుల్లో రహదారి నిర్మాణ పనులకు భూమి పూజ చేసి కొబ్బరి కాయ కొట్టి అలాగే వదిలేశారని విమర్శించారు. అలా వదిలేయడం వల్ల కాలనీవాసులు అయితే వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అలాగే తీవ్రంగా ఇబ్బందికి గురవుతున్నారని, అధికారులు స్పందించి రహదారి పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు రవి ప్రకాష్ షబ్బీర్ రమేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై దాడి చేసిన వైసీపీ నాయకులు

### ఖండించిన రాప్తాడు జనసేన ఇంచార్జ్ సాకే పవన్ కుమార్



**రాప్తాడు, (జనస్వరం) :** రాప్తాడు నియోజకవర్గంలోని కనగానిపల్లి మండలంలో ముక్తాపురం గ్రామంలో దళితులపై దాడి చేయడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న నియోజకవర్గ ఇంఛార్జ్ సాకే పవన్ కుమార్ ఆ గ్రామాన్ని సందర్శించారు. దళితులకు అండగా నిలబడుతూ వారికి ధైర్యం నింపారు. అనంతరం ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీలతోనే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ఈరోజు వారినే చిన్న చూపు చూడటం దౌర్భాగ్యమన్నారు. మహనీయుడు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ఈ వైసీపీ నాయకులు తుంగలో తొక్కేశారు. ఇలాగే అణగారిన వర్గాలను తక్కువ చేసి చూస్తే రాబోయే రోజుల్లో ప్రజలే వైసీపీకి బుద్ధి చెప్తారన్నారు. నియోజకవర్గంలో ఎవరికి ఏం కష్టం వచ్చినా అండగా జనసేన పార్టీ ఉంటుందని, వారికి నేను నిత్యం అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి ఆర్ధిక సాయం

**శ్రీకాకుళం, (జనస్వరం) :** శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నియోజకవర్గం, కవిటీ మండలం వరఖా గ్రామంలో సుధాకర్ అనే వ్యక్తి రజక కులా వృత్తి చేసుకొంటూ కుటుంబం మొత్తాన్ని పోషిస్తున్నారు. కొంత కాలం నుండి కిడ్నీ సమస్య, కాన్సర్ వ్యాధితో భాదపడుతున్నారు. హాస్పిటలలో ఆరోగ్యం చూపించుకోడానికి, మందులు కొనుక్కోడానికి కూడా డబ్బులకు



లేక ఇబ్బంది పడుతున్నారు. సుధాకర్‌కి ముగ్గురు ఆడపిల్లలు, భార్య కూలి పనులకు వెళ్లి కుటుంబ భారం మోస్తున్నారు. ఆమె కూలి చేసిన డబ్బులతో హాస్పిటల్ కి చూపించలేక కుటుంబం పోషించలేక ఇబ్బందులు పడుతున్నారు. ఆ విషయం ఫోన్ ద్వారా బొలి శెట్టి శ్రీకాంత్‌కి కుటుంబ సభ్యులు తెలియజేశారు. శ్రీకాంత్ వెంటనే స్పందించి 10 వేలు రూపాయిలు బ్యాంక్ ద్వారా కుటుంబానికి పంపించారు. సుధాకర్ కుటుంబ సభ్యులు శ్రీకాంత్‌కి ధన్యవాదాలు తెలియజేసారు.

## ఏపీలో వైద్యం అందని ద్రాక్ష

### గంగాధర నెల్లూరు జనసేన నాయకులు యుగంధర్ పొన్న



**గంగాధర నెల్లూరు, (జనస్వరం) :** గంగాధర నెల్లూరు మండలం వీరకనెల్లూరు గ్రామంలో రామనాథం (49) ఊపిరి తిత్తుల్లో కాన్సర్తో బాధ పడుతున్నాడు. చిన్న తనంలోనే అపెండిసైటిస్ ఆపరేషన్ చేసుకున్నాడు. ఆపైన ఇప్పుడు కాన్సర్ రావడం చాలా బాధాకరమని నియోజకవర్గం ఇంఛార్జ్ యుగంధర్ పొన్న ఆవేదన వ్యక్తం చేసారు. రుయా ఆసుపత్రిలో చికిత్స కుదరక ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ నానా నరక యాతన పడుతున్నారు. ఆంధ్రలో అందని ద్రాక్షగా వైద్యం మారిందని, సామాన్యుల జీవనం అస్తవ్యస్తమవుతూ ఉందని ఆగ్రహం వ్యక్తం చేసారు. తరాలు మారినా తలరాతలు మారలేదని ఎద్దేవా చేసారు. ఇదే రకంగా ఆరోగ్య వ్యవస్థ కొనసాగితే పేదల బ్రతుకులు ఛిద్రమవడం కాయమని తెలిపారు. ప్రభుత్వం ప్రజలందరికి ఉచిత వైద్యం అందించి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ చేయాల్సింది పోయి అనారోగ్య ప్రదేశ్‌గా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం చేయాల్సిందిగా డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వెంకటేష్, సురేష్, చంద్ర శేఖర్, ధర్మ తేజ, జనసైనికులు తదితురులు పాల్గొన్నారు.

# పన్నుల భారం మోపే కౌన్సిల్ తీర్మానాన్ని వ్యతిరేకిస్తూన్నాం

## నర్సీపట్నం జనసేన నాయకులు నిరసన



**నర్సీపట్నం, (జనస్వరం) :** జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గం సమన్వయకర్త రాజన్న వీర సూర్య చంద్ర మరియు నర్సీ పట్నం టౌన్ అధ్యక్షులు వడ్డేపల్లి గణేష్ ఆధ్వర్యంలో నర్సీపట్నం మున్సిపాలిటీ ఆఫీస్ ఎదురుగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపాలిటీ తొమ్మిదో వార్డ్ జనసేన కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య మాట్లాడుతూ ప్రజలపై పన్నుల భారం మోపే జీవోకు మా జనసేన పార్టీ వ్యతిరేకమని 196, 197, 198 జీవోలను రద్దు చేయాలని కోరుతూ కౌన్సిల్ సమావేశం నుండి వాకౌట్ చేయడం జరిగిందని తెలియజేశారు. సూర్య చంద్ర మాట్లాడుతూ విలువ ఆధారిత పన్ను చెత్త సేకరణకు యా జర్ చార్జీలు ప్రజలపై పెనుభారం కాబోతున్నాయి. ఈ జీవో మేం వ్యతిరేకమన్నారు. టౌన్ అధ్యక్షులు అధ్యక్షులు గణేష్ మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో పేద మధ్యతరగతి ప్రజలు ఇప్పటికే పెరిగిన నిత్యావసర వస్తువులు, పెట్రోల్ డీజిల్ ధరలు భరించలేకుండా ఉంటే, ఇలాంటి సమయంలో ఇలాంటి నిర్ణయాలు సముచితం కాదని జనసేన తరపున నిరసన తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం గ్రామీణ అధ్యక్షుడు వూడి చక్రవర్తి, అద్దేపల్లి గణేష్, మారిశెట్టి రాజా, కొత్తకోట రామ శేఖర్, వాకా సంతోష్, పిన పోతుల నాగు, మురళి, హరి నాథ్, పైల ఈశ్వరరావు తదితురులు పాల్గొన్నారు.

# జనసైనికుడికి ఆర్థిక సాయం



**రాజోలు, (జనస్వరం) :** రాజోలు నియోజకవర్గం మోరి పొడు లో జనసైనికుడు రుద్ర రమేష్ గారి ఇల్లు అగ్ని ప్రమాదములో పూర్తిగా కాలిపోవడంతో, వారి ఇల్లు నిర్మాణం నిమిత్తం జనసేన నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు కలిసి 2 లక్షల రూపాయలు మరియు రాజోలు నియోజకవర్గ జనసేన నాయకులు గెడ్డం మహలక్ష్మి ప్రసాద్ రూ.25,000లు అందించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ఏ కష్టం వచ్చిన, ఆపదలో ఉన్న ఎల్లప్పుడు జనసేన పార్టీ మరియు జనసేన నాయకులు , అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితురులు పాల్గొన్నారు.

# నిరుపేదలతో జనసేన ఉంటుంది

## జనసేన నాయకులు యుగంధర్ పొన్న



**పాల సముద్రం, (జనస్వరం) :** పాల సముద్రం మండలం, ఎస్కేఆర్ పురం ఏఏడబ్ల్యూ గ్రామంలో జనసేన పార్టీ నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు లోకనాథం నాయుడు జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గం ఇంఛార్జ్ యుగంధర్ పొన్న పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ లోకథనం నాయుడు నిస్వార్థ, నిరాడంబరత, సేవాతత్పరత కలిగిన నాయకులు. ఎక్కడ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో అక్కడ లోకనాథం ఉంటారు. జనసేన ఎల్లప్పుడూ అందరికి అన్నివేళల్లో అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ గ్రామంలో కూడా అనేక సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారానికి కృషి చేయాలనీ నాయకులకు తెలియజేసారు. ప్రతి నిత్యం ప్రజల కోసం పనిచేయాల్సిన అవసరం ఉందని, ప్రజాక్షేమమే పరమావధిగా భావించి వారి కోసం కొంత త్యాగం చేయాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. ఈ సందర్బంగా గ్రామ ప్రజలకు కూరగాయలు వితరణ చేసారు. గ్రామాభివృద్ధికి జనసేన ఎల్లవేళలా కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లతీష్, ఉపాధ్యక్షులు గురుస్వామి, నియోజకవర్గం సమన్వయకర్త రాఘవ, నాయకులు వెంకటేష్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బొమ్మ రాజు, చిన్న స్వామి, నాయకులు బాలయ్య, గ్రామ పెద్ద రత్నం, ఆనందయ్య, మంజు జనసైనికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల సమస్యలు తీర్చండి

## పాతపట్నం ఇంచార్జ్ గేదెల చైతన్య



**పాతపట్నం, (జనస్వరం) :** నియోజకవర్గంలో 'గిరి' జనసేన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజల సమస్యలను నియోజకవర్గ ఇంచార్జ్ ఇంచార్జ్ గేదెల చైతన్య తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం నుంచి ఎంతమంది ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు అయినా గిరిజన గ్రామాల సమస్యలు మాత్రం తీరడం లేదు. ప్రతి ప్రభుత్వం గిరిజనులనూ వెనక్కి నెట్టేస్తోంది. వీరికి సరైన నీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, రోడ్ల సౌకర్యం, వైద్య సదుపాయం అందుబాటులో లేదు. వారి కోసం జనసేన పోరాటం చేస్తుందని, వారికి అండగా జనసేన పార్టీ ఉంటుందన్నారు. ప్రభుత్వం రేషన్ డెలివరీ అని చెప్పి ప్రజలను మభ్యపెడుతూ తీరా రేషన్ కోసం డీలర్ షాపు దగ్గరకు తీసుకురావడం సిగ్గుచేటన్నారు. గిరిజనులు కొండ మీద ఉంటే కింది ప్రాంతానికి దాదాపు 6 కిలోమీటర్లు వచ్చి రేషన్ తీసుకెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడింది. చిన్న పిల్లలు సైతం అన్ని కిలోమీటర్లు రేషన్ కోసం వెళ్తుంటే ఆ బాధ ఈ ప్రభుత్వానికి పట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీలయినంత త్వరలో గిరిజనులకు ఇంటి వద్దకే రేషన్ అందించాలని కోరుతున్నామని లేని పక్షంలో జనసేన పార్టీ తరుపున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

# పవన్ కళ్యాణ్ జన్మదిన మాసోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన కడప జనసేన నాయకులు




**కడప, (జనస్వరం) :** కడప జిల్లా నగరంలోని జనసేన పార్టీ కార్యాలయంలో అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన మాసోత్సవాల పోస్టర్‌ను రాయలసీమ పార్లమెంటరీ సంయుక్త కార్యదర్శి సుంకర శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఆ పోస్టర్‌లో ఆగస్టు 3వ తేదీ నుంచి సెప్టెంబర్ 2వ తేదీ వరకు నెల రోజుల పాటు సేవా కార్యక్రమాలు, జనసేన పార్టీ – కోవైట్ జనసైనుకుల సహకారంతో జిల్లా వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సురేష్ బాబు చిరంజీవి యువత జిల్లా అధ్యక్షులు రంజిత్ కుమార్ జనసేన నాయకులు మాలే శివ, బాలునాయక్, పత్తి విస్సు, రామ్ సిద్దు, తోట సుమన్, నాగరాజు, శేషు, గోపాల్ నాయక్, తదితురులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీలోకి నూతన కార్యకర్తల చేరికలు



**డోన్, (జనస్వరం) :** డోన్ నియోజక వర్గం, బేతంచర్ల మండలం, బల పాల పల్లె గ్రామానికి చెందిన కొంత మంది యువకులు బాలుయాదవ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరడం జరిగింది. అనంతరం వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బాలుయాదవ్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పని చేస్తున్న తమతో కలిసి ప్రయాణించడానికి బలపాలపల్లె యువకులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రిగా చేసుకోవడమే ధ్యేయంగా ప్రతీ ఒక్కరూ పనిచేయాలన్నారు. డోన్ నియోజక వర్గంలో కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఇదే విధంగా డోన్ నియోజక వర్గంలో అనేక గ్రామాల నుండి యువకులు,పెద్దలు జనసేన పార్టీలో చేరడానికి సిద్దంగా ఉన్నారన్నారు. గతంలో చంద్ర బాబు ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని గత ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డికి అవకాశం ఇచ్చారు. కానీ జగన్ మోహన్ రెడ్డి కూడా చంద్ర బాబు లాగే రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు.

కావున రాబోయే రోజుల్లో కచ్చితంగా పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవడానికి మనమందరం కలిసి సమిష్టిగా కృషి చేద్దాం అని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ బేతంచెర్ల మండల క్రియాశీలక జనసైనీకులు మద్దయ్య నాయుడు, పరమేష్, నవీన్, నాగమునేంద్ర, ఆర్య, ప్యాపిలి సునీల్, జగదీష్ మరియు బలపాల పల్లె గ్రామ జనసైనీకులు శివ, మధు, చరణ్, రామాంజనేయులు, మనోహర్, వెంకటేష్, మహేష్, చిన్ను, భాస్కర్, అశోక్, ప్రకాశం, చిరంజీవి, .మధు, రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ పర్పాటు చేయాలి

## జనసేన నాయకులు సి.రాజ శేఖర్



**పత్తికొండ, (జనస్వరం) :** పత్తికొండ వ్యవసాయ మార్కెట్ రంగంలో అత్యంత విలువైన మార్కెట్ టమోటా మార్కెట్. ఈ టమోట తాలూకా పరిధిలో ఉండే అన్ని గ్రామాలలో నివసించే రైతులు 75 శాతం టమోటా పంటను పండిస్తూ జీవనాధారం చేస్తున్నారు. మన రాష్ట్రంలో మదనపల్లె తర్వాత రెండో పెద్ద మార్కెట్ పత్తికొండ మార్కెట్. కావునా ప్రభుత్వం వెంటనే స్పందించి టమోటా జ్యూస్ ఫ్యాక్టరీని పక్క నియోజకవర్గాలకు మళ్లించకుండా పత్తికొండలో ఏర్పాటు చేసి, ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని జనసేన నాయకులు సి.జి రాజు శేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# హాజీరా న్యాయపోరాట దీక్షకు జనసేన పార్టీ మద్దతు

### ఎమ్మిగనూరు ఇంఛార్జ్ రేఖగౌడ్




**కర్నూల్, (జనస్వరం) :** హాజీరా న్యాయ పోరాట సమితి ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా కేంద్రంలో అన్ని ప్రజాసంఘాలు కలిసి చేస్తున్న న్యాయ పోరాట దీక్షకు జనసేన పార్టీ రాష్ట్ర మహిళ సాధికారిక ఛైర్మెన్, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంఛార్జ్ రేఖాగౌడ్ గారు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రేఖాగౌడ్ మాట్లాడుతూ అత్యాచారానికి గురై ఏడాది అవుతున్న నిందితులను పట్టుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయడంలో ప్రభుత్వ యంత్రాంగం ఘోరంగా విఫలమైందని తెలిపారు. గోనెగండ్ల మండల పరిధిలోని ఎర్రాబాడు గ్రామానికి చెందిన హాజీరాను పట్టపగలు అత్యాచారం హత్య చేసి ఆగస్టు నెలతో ఏడాది అవుతున్న న్యాయం జరగకపోవడం సిగ్గుచేటన్నారు. బాధిత కుటుంబం న్యాయం కోసం ధర్నాలు, దీక్షలు చేస్తూ నిరంతరం పోరాడుతున్న, కేసు దర్యాప్తులో మాత్రం చలనం లేదన్నారు. ఒక సామాన్య కుటుంబం పడుతున్న కన్నీటి రోదనలు కనపడని ప్రభుత్వానికి గొప్పగా చెప్పుకొనే దిశ చట్టాలు ఎందుకని ప్రశ్నించారు. చట్టం న్యాయస్థానాలు ఉన్న అవి కఠినంగా లేకపోవడంతోనే నిందితులు తప్పించుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా నిందితులను గుర్తించి హాజీరా కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే మండల జిల్లా కేంద్రాల్లో దీక్షలు చేసిన కదలికలు రాలేదని న్యాయం జరిగే వరకు ఆగిపోయే ప్రసక్తే లేదని అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేద్దామని కుటుంబసభ్యులు అధైర్యపడొద్దని న్యాయం జరిగే వరకు కలిసి పోరాడుదమని జనసేనపార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమములో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## క్రియాశీలక సభ్యత్వం ఉన్న కార్యకర్తలకు ఇన్సూరెన్స్ బాండ్లు అందజేత




**మైలవరం, (జనస్వరం) :** మైలవరం నియోజకవర్గం జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యత్వం వున్న కార్యకర్తలకు పార్టీ అండగా ఉండాలని దురదృష్టకరంగా ఎవరికి అయినా ప్రమాదం జరిగి ప్రాణాలు పోయిన వారి కుటుంబాలకు భరోసా కల్పించాలని, ప్రతి కార్యకర్తకు 5 లక్షలు రూపాయులు ఇన్సూరెన్స్ కల్పించారు. అలాగే ప్రమాదం జరిగి హాస్పటల్లో చికిత్స చేసుకోన్న వారికి ఖర్చులు నిమిత్తం 50 వేలు రూపాయులు ఇవ్వటం జరుగుతుంది. ఈ రోజు గొల్లపూడి గ్రామ పంచాయతీ జనసేన పార్టీ ప్రెసిడెంట్ కె.ధర్మారావు ఆధ్వర్యంలో ఇన్సూరెన్స్ బాండ్స్ ను మైలవరం నియోజకవర్గం ఇంఛార్జ్ రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల రామ మోహన రావు (గాంధి) చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా గాంధి మాట్లాడుతూ కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని, ప్రతి కార్యకర్తకు పార్టీలో పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యులన్నారు. రాబోయే రోజుల పార్టీ బలోపేతానికి అధికారంలోకి రావటానికి ప్రతి ఒకరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పవన్ కళ్యాణ్ ఇన్సూరెన్స్ కల్పించినందుకు కార్యకర్తలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ మూర్తి, ఎంపీటీసీ సభ్యులు కాంత కుమారి, కిరణ్, ప్రవీన్, ప్రసాద్, వీరమహిళలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యల పరిష్కారానికై జనసేన ఉద్యమబాట

### జనసేన ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్

**గుంటూరు అర్బన్, (జనస్వరం) :** గోతులమయంగా మారిన రోడ్లతో, అధ్వాన పారిశుధ్యంతో ప్రజలు నరకయాతన పడుతున్నారని, స్థానిక సమస్యల పరిష్కారానికై ప్రజల పక్షాన పోరాడేందుకు జనసేన పోరాటాలకు సిద్ధంగా ఉందని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ అన్నారు. గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్ అభ్యర్ధులతో జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వర రావుతో కలసి ఆయన సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా బోన బోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడములో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దాసరిలక్ష్మీ, యర్రంశెట్టి పద్మావతి జనసేన నాయకులు నారదాసు, ప్రసాద్, ఆళ్ళహరి, నక్కలవంశ, విజయలక్ష్మీ, రజని, దాసరి వెంకటేశ్వర్లు, కొవ్వుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలు పరిష్కరించండి

### ఎంపీడీఓకి వినత పత్రం ఇచ్చిన బద్వేలు జనసేన నాయకులు



**కడప, (జనస్వరం) :** కడప జిల్లా, బద్వేలు నియోజకవర్గం, పోరుమామిల్ల మండలం పోరుమామిల్ల గ్రామ పంచాయతీలో ఉన్న సమస్యలను అధికారులకు, సర్పంచ్‌కు ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా ఉన్నారు. జనసేన పోరుమామిల్ల మండల కార్యకర్త శీలంశెట్టి లక్ష్మయ్యతో జనసేన నాయకులు భసవి రమేష్, బద్వేలు జనసేన నాయకులు, బావనాసి ఈశ్వర్ రెడ్డి, సి.పి.నరసింహ యాదవ్ కలెక్టర్ ఆఫీసులో ఎంపీడీఓకి పిర్యాదు చేయడం జరిగింది. ఆయన సానుకూలంగా స్పందించి సమస్యను త్వరగా పరిష్కరిస్తామని తెలియజేసారు. ఈ సమస్యను మీరు పరిష్కరించకపోతే జనసైనికులు పోరుమామిల్ల పంచాయతీ కార్యాలయం దగ్గర ధర్నా చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో భసవి రమేష్ , బద్వేల్ జనసేన నాయకులు లక్మయ్య శీలంశెట్టి పోరుమామిల్ల మండల జనసేన నాయకులు ఈశ్వర్ రెడ్డి బద్వేలు జనసేన నాయకులు సి.పి.నరసింహ బద్వేల్ మండలం జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో కరోనాపై అవగాహన

**విజయనగరం, (జనస్వరం) :** విజయనగరం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు త్యాడరామకృష్ణారావు (బాలు) ఆధ్వర్యంలో స్థానిక అయ్యన్నపేట జంక్షన్ వద్దనున్న కాలనీలో, ఎస్.కే. డిగ్రీ కళాశాలలోను మహమ్మారి కరోనా మూడో వేవ్ పొంచి ఉన్న నేపథ్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మహేష్ కుమార్ ఆదేశాలు మేరకు కరోనా రాకుండా అప్రమత్తలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలతో కూడియున్న అవగాహనను ప్రజలకు కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు, ఎస్సిసిసి జిల్లా కోఆర్డినేటర్ బి.రామకృష్ణ, ప్రజలకు ఇంటి ఇంటికీ వెళ్లి కరోనా మూడోవేవ్‌లో వస్తే తీసుకొనే జాగ్రత్తలను ప్రజలకు, కళాశాల విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా వీరిరువురు మాట్లాడుతూ ప్రజలంతా ముఖ్యంగా మాస్కులు వాడితే 95 శాతం కరోనా రాకుండా కాపాడుకోవచ్చని, చేతులను ఎప్పటికప్పుడు శానిటైజర్ లేదా సబ్బుతో శుభ్రపరుచుకోవాలని, ఎక్కువగా ప్రజలు గుమిగూడిన ప్రాంతాల్లో తిరగరాదని, ఖచ్చితంగా సామాజిక దూరాన్ని పాటించాలని, కరోనా పై నిర్లక్ష్యం వద్దు అని, మూడో వేవ్ లో మనం ఈ అవగాహన తోనే ప్రజలను కాపాడుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జనస్వరం
అక్షరమే ఆయుధం
www.janaswaram.com

పాఠకులకు మనవి

జనస్వరం ఈ – వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి

వాట్సాప్ / టెలిగ్రామ్ – 9642067900

జీ మెయిల్ – janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..

phone pe / google pay

UPI id : janaswaram@ybl